FOLLOW: @ANNTELUGU
15-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## మరో రూపంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలు



**కూసుమంచి, మహా:** కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, 13 నెలలపాటు లక్షలాది మందితో నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేసిన రైతు ఉద్యమాలకు తలోగ్గిన కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ అవే నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు పూనుకొంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరిని రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని జిళ్ళ చెరువు, కేశవపురం ధర్మ తండా గ్రామాల్లోని రైతు లతో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతు సంఘం గ్రామ మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రస్తుతం 58% రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నారని, దేశంలో సన్నా, చిన్న కారు రైతులే అధికమని, ఇలాంటి రైతులను దెబ్బతీసేందుకే కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో పండించే పంటలను మనదేశంలోకి దిగుమతి జీరో టాక్స్ తో అనుమతిస్తుందని, మన దేశంలో పండించే పంటలను మాత్రం విదేశాలకు ఎగుమతి చేస్తే పన్నులు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదే పదే నొక్కి చెప్తున్నా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం దానికి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని, దీని అర్థం మన దేశంలో వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నంలోనే భాగమయాన్ని విమర్శించారు.

## హత్య చేసిన కేసులో జీవిత ఖైదు, పది వేల జరిమానా

**ఖమ్మం , మహా:** ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, పది వేల జరిమానా విధిస్తూ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్ట్ గౌరవ న్యాయమూర్తి డి. రామ్ ప్రసాద్ రావు గారు తీర్పు వెల్లడించారు. కోర్టు తీర్పుపై మృతిని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే, ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన హత్యాయత్నం కేసు విషయంలో రాజీ కావాలని ఖమ్మం నగరంలోని బికే బజారు ప్రాంతానికి చెందిన శివ అనే వ్యక్తి ని అదే ప్రాంతానికి చెందిన ఊళ్లోజి నాగరాజు ఏ నాగయ్య అనే నిందితుడు 2024 జనవరి 21న బయటకు తీసుకుని వెళ్లి కర్ర తో దాడి చేసిన ఘటనలో చికిత్స పొందుతూ శివ మృతి చెందగా స్థానిక పోలీస్ స్టేషన్ లో అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు అయింది. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున. బి. కృష్ణ మోహన్ రావు వాదించారు. దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ స్వామీ, ప్రాసిక్యూ షన్ కు సహకరించిన సి డి ఓ యం. రామకృష్ణ, లైజన్ అధికారులు కె.శ్రీకాంత్, డి. నాగేశ్వరరావు, హెూంగార్డు భలే పాషా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## మల్లన్నపై దాడిని ఖండించిన పూలే-అంబేద్కర్ వేదిక



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్ వద్ద పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మల్లన్నపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. గోపి వినయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కట్ట గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కట్ట గాంధీ మాట్లాడుతూ, "బీసీలు ఐక్యంగా ఉన్నప్పుడు, తమ హక్కుల కోసం చైతన్యంగా ఎదిగే క్షణాల్లో మల్లన్నలాంటి గొంతులను అణచివేయాలనే దురుద్దేశంతోనే ఈ దాడి జరిగింది. బీసీల పక్షంగా పనిచేసే ప్రతి నేతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని అన్నారు.వేదిక నిర్వాహకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ, "తెలంగాణలో బహుజన నాయకుల గొంతులు ఎప్పటినుంచో అణచివేయబడ్డాయి. మల్లన్నపై జరిగిన దాడి కూడా అదే కుట్రలో భాగం. వీటిని తిప్పికొట్టాలంటే బహుజన కులాలు ఐక్యంగా బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ మహిళా నేత హరి నాయుడు, ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు లింగనబోయిన లక్ష్మణ్, మోకుదెబ్బ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, బీసీ జేఏసీ జిల్లా నాయకులు పెరుగు రమణ, పెళ్లూరు విజయ్ కుమార్, చుట్టూ రమేష్, టీవీ రాజు, గన్నుదెబ్బ అధ్యక్షుడు సోమరాజు, తండా ఉప్పలయ్య, లక్ష్మి, ఎంపీ అభ్యర్థి దక్కలి సురేష్ పాల్గొన్నారు.

# భట్టి క్షమాపణ చెప్పాలి

- దళితులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు
- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- ఖమ్మంలో ఎస్సీ మోర్చా ఆందోళన"
- ఖమ్మంలో అట్టుడికిన బీజేపీ కార్యకర్తలు
- ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన"
- అరెస్టలతో ఉద్రిక్తత"పోలీసుల మధ్య తోపులాట









**ఖమ్మం, మహా:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితుడైన రామ్‌చందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన విమర్శలు, రోహిత్ వేముల ఘటనను ఆధారంగా తీసుకుని పెట్టిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఖమ్మంలో బీజేపీ కార్యకర్తలు బహిరంగంగా వీటికి వ్యతిరేకంగా తిరుగుబాటు పలికారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజకీయ ఉగ్రతను కలిగించింది. నేతల ఘాటు వ్యాఖ్యలు, పోలీసులు అరెస్టులు చేసిన తీరుతో ఈ అంశం మరింత రసవత్తరంగా మారింది. దళిత గౌరవం, రాజ్యాంగ విలువలు, పార్టీలు చెప్పే మాటల వెనక ఉన్న నిజాయితీపై ఈ సంఘటన తీవ్ర చర్చకు దారి తీస్తోంది. తెలంగాణలో రాజకీయ సంచలనానికి కేంద్రంగా మారిన రామ్‌చందర్ రావు నియామకంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను గాయపరిచినట్లు ఖమ్మంలో బీజేపీ, ఎస్సీ మోర్చా కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 'బట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి', 'దళిత గౌరవాన్ని తుంగలో తొక్కే ప్రయత్నాన్ని అంగీకరించము' అంటూ నినాదాలతో ఆవేశంగా స్పందించారు. నిరసన ప్రదేశంలో క్షణాల్లోనే వాతావరణం ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లు బట్టి విక్రమార్కపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "రామ్‌చందర్ రావు నియమానం న్యాయబద్ధమైనది. ఆయనపై ఎలాంటి నేర రుజువులు లేవు. ఆయనను లక్ష్యంగా చేసుకొని భట్టి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. దళితుల గౌరవాన్ని బీజేపీ ఎల్లప్పుడూ కాపాడుతోంది. రాష్ట్రపతి స్థాయిలోనూ, కేంద్ర మంత్రిత్వ పదవుల్లోనూ దళితులకు అవకాశాలు ఇచ్చింది బీజేపీయే. భట్టి గారికి కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం లేకపోవడమే ఇలా బురద జల్లడానికి కారణం," అని ఆరోపించారు. కోటేశ్వరరావుతో పాటు ఎస్సీ మోర్చా నేతలు కూడా బట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రోహిత్ వేముల పేరిట సున్నితమైన అంశాలను రాజకీయ లబ్ధికోసమే వాడుకుంటున్నారన్నారు. "కోర్టు ఎలాంటి తప్పు నిర్ధారించని స్థితిలో, ఒక బాధ్యతగల డిప్యూటీ సీఎం ఇలా మాట్లాడడం అసభ్యంగా, అసహనంగా ఉంది. ఇది వ్యక్తిగత ద్వేషానికి రాజకీయ వేదికగా వాడుకున్న తీరుకు ప్రతీక" అంటూ మండిపడ్డారు. నిరసన ఉధృతంగా సాగుతుండగా పోలీసులు అక్కడకు చేరుకుని శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో ఆందోళనను అడ్డుకున్నారు. అయితే నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో కార్యకర్తలు, పోలీసులు ఎదురెదురుగా నిలిచారు. నినాదాలు, తోపులాటల మధ్య పోలీసులు బీజేపీ కార్యకర్తలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టులతో పాటు పోలీస్ వాహనాల్లోకి తరలించిన ఈ దృశ్యాలు నగరంలో ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ నిరసన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భట్టి వ్యాఖ్యలు ఒకే సమయంలో దళిత చైతన్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, బీజేపీపై అనవసరమైన మచ్చ వేయడమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నేతలు బట్టి క్షమాపణ చెప్పే వరకూ తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, గంటేల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లికా అంజయ్య, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ నున్న రవికుమార్, రీగల్ ప్రతాప్, చిన్ని కృష్ణ కందుల శ్రీకృష్ణ, తగరం శ్రీనివాస్, వీరెల్లి రాజేష్, విజయరెడ్డి, మంద సరస్వతి ,మణి, రుద్ర ప్రదీప్, బోయినపల్లి చంద్రశేఖర్, నకరికంటే సతీష్, శాసనల సాయిరాం, ఈదుల వీరభద్రం, గడీల నరేష్, ధనేకుల నారాయణ, దార్ల మల్లేశ్వరి, గుత్తా వంశీ, పమ్మి అనిత, జ్వాల తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి రాజేందర్

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 14 (మహా):** ఎస్సీ విద్యార్థుల వసతిగృహ అపరిశుభ్రపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య ఎం రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ రామవరంలో ఉన్న ఎస్సి ప్రభుత్వ కళాశాల బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూంలను హాస్టల్ పరిసరాలను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిస రాలు, శౌచాలయాలు శుభ్రంగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకో వాలని, శౌచాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.